99)సాళంగనాట

ప॥ కంటిమి రెంటికి భూమి గలుగుదృష్టాంతరము । గొంటరిరావణునందు గుహునియందు ॥

చ॥ నీదాస్యము గలనీచజన్మమైన మేలు । యేదియునెఱగనట్టియెక్కువజన్మానకంటే ।
వాదపుగర్వము లేదు వట్టియాచారము లేదు । సాధించి నైచ్యానుసంధానమే కాని ॥

చ॥ మిమ్ము దలపుచు జేయుమృగయానమైన మేలు । సొమ్ముపోక మీకుగని సుకృతము సేయుకంటె ।
దిమ్మరిజన్మము లేదు తెగనికోరిక లేదు । పమ్మి నీపై బెట్టినట్టిభారమే కాని ॥

చ॥ దిక్కులు సాధించుకంటె తెలిసి శ్రీవేంకటేశు- । దిక్కు నీనామమే కా సాధించుటే మేలు ।
యెక్కువ తక్కువ లేదు యెఱు కెఱుగమి లేదు । చక్కజాడతో నీకు శరణంటేగాని ॥